## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 20 | volume: 1 , Issue: 20 | ఆదివారం 17 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## విమానం నడపడం చూపిస్తూ చిక్కుల్లో పడ్డ పైలట్!



విమానం నడుపుతున్న తనను చూసి కుటుంబ సభ్యులు మురిసిపోవాలనుకున్నాడో ఏమో గానీ, ఓ పైలట్ చేసిన పని అతడి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. లండన్‌లోని హీత్రూ నుంచి న్యూయార్క్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచే ఉంచి, ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉల్లంఘించిన ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఇటీవల హీత్రూ–న్యూయార్క్ విమానంలో ఓ పైలట్ కాక్‌పిట్ డోర్‌ను మూయకుండానే విమానాన్ని నడిపాడు. అదే విమానంలో ప్రయాణిస్తున్న తన కుటుంబ సభ్యులకు, తాను విమానాన్ని ఎలా ఆపరేట్ చేస్తానో చూపించాలనే ఉద్దేశంతోనే ఇలా చేసినట్లు తెలుస్తోంది. అయితే, విమానం గాల్లో ఉండగా కాక్‌పిట్ డోర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక భయపడిపోయారు. ఈ ఘటనపై తోటి సిబ్బంది తీవ్రంగా స్పందించారు. విమానం న్యూయార్క్‌లో ల్యాండ్ అయిన వెంటనే, అక్కడి అధికారులకు ఆ పైలట్‌పై ఫిర్యాదు చేశారు. 9/11 ఉగ్రదాడుల తర్వాత విమానయాన భద్రతా నిబంధనలను అత్యంత కఠినంగా అమలు చేస్తున్నారు. ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను లాక్ చేసి ఉంచడం తప్పనిసరి. ఈ నిబంధనను పైలట్ ఉల్లంఘించడం తీవ్రమైన నేరంగా పరిగణించిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ యాజమాన్యం, అతడిని తక్షణమే సస్పెండ్ చేసింది. కాక్‌పిట్ డోర్ చాలా సేపు తెరిచే ఉంది. ఇది ప్రయాణికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. తోటి సిబ్బంది కూడా కలవరపడి అమెరికాలో రిపోర్ట్ చేయడంతో, యాజమాన్యం అతడిని సస్పెండ్ చేయాల్సి వచ్చింది. అని సంబంధిత వర్గాలు అంతర్జాతీయ మీడియాకు వెల్లడించాయి. పైలట్ సస్పెన్షన్ కారణంగా, ఈ నెల 8న న్యూయార్క్ నుంచి లండన్‌కు రావాల్సిన తిరుగు ప్రయాణ విమానాన్ని రద్దు చేశారు. ఆ విమానంలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు సంస్థ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది.

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరు..?



**– ఆదివారమే ఎంపిక.. గెలుపు ఇక లాంఛనమే...**


పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామంతో దేశంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం మారిపోయింది. ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్కడ్ రాజీనామా దేశంలో సరికొత్త చర్చకు దారితీసింది. ఈలోగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం తేదీలు ఖరారు చేయడంతో భారత చరిత్రలో ఇది రెండవ మధ్యంతర ఉపరాష్ట్రపతి ఎన్నికగా నిలుస్తుంది. ఇప్పుడు కాబోయే ఉపరాష్ట్రపతి ఎవరు అన్న అంశంపైనే విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున.. ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది. తాజాగా జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇదే అంశంపై చర్చించి.. నిర్ణయాధికారాన్ని కూటమి పెద్దన్న భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వానికే అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ నిర్ణయాధికారాన్ని కట్టబెడుతూ తీర్మానం కూడా చేశారు. అంటే పార్లమెంట్ ఉభయసభల్లో సభా నాయకులుగా ఉన్న ఈ ఇద్దరు ప్రభుత్వ శాసన వ్యూహాల్లో కీలక పాత్ర పోషిస్తున్నందున భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిని ఎన్నుకునే అధికారాన్ని కట్టబెట్టారు. అయితే బీజేపీలోని అత్యుతన్న నిర్ణయాత్మక విభాగం (బీజేపీ పార్లమెంటరీ బోర్డు) ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయడం కోసం ఈ నెల 17న (ఆదివారం) సాయంత్రం గం. 6.00కు సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో ఎవరున్నారన్న చర్చ ఊపందుకుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక పార్లమెంట్ ఉభయ సభల ఎంపీలు కలిసి ఓటు వేసే అరుదైన సందర్భాలలో ఒకటిగా నిలుస్తుంది. సెప్టెంబర్ 9న జరగనున్న ఈ ఎన్నిక జరగనుంది. ఇటువంటి ఎన్నిక్లో పార్టీల సంఖ్యాబలాలు ముఖ్యమైనవి. కానీ ప్రస్తుత పరిస్థితిలో ఎన్డీఏకు అత్యంత సౌకర్యవంతమైన ఆధిక్యం ఉంది. ఈ పరిస్థితుల్లో అధికార కూటమికి గెలుపు వ్యూహాలను పదనుపెట్టి సంఖ్యాబలాన్ని కూడగట్టాల్సిన అవసరం లేదు. కానీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో ఒక రాజకీయ సందేశాన్ని పంపాల్సి ఉంటుంది. ప్రాంతం, కులం, భావజాల మూలాలు, కూటమి లెక్కలను సమన్వయం చేయడంతో పాటు ఇంకా అనేక సమీకరణాలను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది.

## ఆరో స్థానంలో గుకేశ్



వరల్డ్ చెస్ టూర్‌లో భాగంగా జరుగుతున్న సెయింట్ లూయిస్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నీలో ప్రపంచ చాంపియన్ గుకేష్ ఆరో స్థానానికి దిగజారాడు. బ్లిట్జ్‌లో తొలి తొమ్మిది రౌండ్లలో గుకేష్ ఒక విజయం సాధించి, నాలుగు గేమ్‌లు డ్రాగా ముగించాడు. దాంతో మొత్తం 13 పాయింట్లతో వియత్నాం గ్రాండ్‌మాస్టర్ లీమ్ లేతో కలిసి గుకేష్ సంయుక్తంగా ఆరో స్థానంలో నిలిచాడు.


## పనిచేయని మరో 7 గేట్లు..



– తుంగభద్ర డ్యామ్‌కు పొంచిఉన్న ముప్పు..


బెంగళూరు: కర్ణాటక హొస్పేటలోని తుంగభద్ర జలాశయం మరోసారి ప్రమాదపుటంచున నిలిచింది. గతేడాది ఇదే నెలలో వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకోపోయిన విషయం తెలిసిందే. దీంతో దానిని స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. తాజాగా జలాశయంలోని మొత్తం 33 గేట్లలో మరో ఏడు గేట్లు పనిచేయడం లేదని తేలింది. దీంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్యామ్ భద్రతపై సర్వత్రా ఆందోళన నెలకొన్నది. గతేడాది ఆగస్టు 10న వచ్చిన వరదలకు డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో కన్నయ్యనాయుడు సలహాతో స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కొత్తగేటు తయారు చేసినప్పటికీ ఈ ఏడాది ముందస్తు వరదలతో ఆ గేటును అమర్చలేకపోయారు. కాగా, జలాశయానికి ఉన్న మొత్తం గేట్ల కాలపరిమితి దాటిపోయిందని, అన్నిటినీ మార్చాల్సిందేనని ఆయన సూచించారు. వచ్చే ఏడాది జూన్‌లోగా మొత్తం 33 గేట్లను మార్చాలన్న ఉద్దేశంతో జలాశయం సమీపంలోని గదగలో గేట్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే మరో ఏడు గేట్లు (4, 11, 18, 20, 24, 27, 28) ప్రమాదంలో ఉన్నాయని అధికారులు గుర్తించారు. దీంతో ఎంత వరద వచ్చినా వాటిని మాత్రం ఎత్తకూడదని ఇంజినీర్లు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. 4వ గేటునూ ఓ అడుగుదాకా ఎత్తవచ్చు, తరువాత అదీ మొరాయించే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. మూడు గేట్లను మాత్రమే పైకెత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేస్తున్నారు. మిగిలిన వరదను కాలువలకు వదులుతున్నారు.

## స్వదేశానికి బయల్దేరిన శుభాన్షు శుక్లా



భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. రేపు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తన పోస్టులో రాసుకొచ్చారు. కాగా, శుభాన్షు రేపు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. ఆ తర్వాత ప్రధాని మోదీని కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. అంతేకాదు ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

## భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం



**– 257 మంది మృతి.. భారీగా ఆస్తి నష్టం..**

హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. క్లౌడ్‌బరస్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం.. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 257 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్‌లు, ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 133 మంది మరణించగా, రోడ్డు ప్రమాదాల్లో 124 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. ఈ జిల్లాలో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 26 మంది మరణించారు. ఆ తర్వాత కాంగ్రాలో 28 మంది, చంబాలో 10 మంది, కులులో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బిలాస్‌పూర్, కిన్నౌర్, సిమ్లా, సిర్మౌర్, సోలన్, లాహౌత్-స్పితి, హమీర్‌పూర్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. రోడ్డు ప్రమాదాల కారణంగా మండి (21), చంబా (20), సిమ్లా (15), కాంగ్రా (12), కిన్నౌర్‌లో 12 మరణాలు సంభవించాయి. ఇక ఇప్పటి వరకూ 331 మంది గాయపడ్డారు. ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం కూడా సంభవించింది. రోడ్లు, విద్యుత్ లైన్లు, నీటి సరఫరా పథకాలు వంటి ప్రజా మౌలిక సదుపాయాలూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. రూ.లక్షలు విలువ చేసే పంటలు నీటిపాలయ్యాయి. కొండచరియలు విరిగిపడటం, వరదలకు రోడ్లు కొట్టుకుపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు సహా 455 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు జిల్లాలో 73 రోడ్లు మూసివేశారు. ఆ తర్వాత మండిలో 58, సిమ్లాలో 58 రోడ్లను అధికారులు మూసివేశారు. విద్యుత్ సరఫరా కూడా పూర్తిగా దెబ్బతిన్నది. కులులో 145, సిమ్లాలో 63 సహా మొత్తం 681 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 182 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన ప్రయాణాలను నివారించాలని, వాతావరణ శాఖ అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## సుజాతనగర్ సెంటర్లో రహదారి సమస్యలు.. స్థానికుల ఆందోళన




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి)**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం:**కొత్తగూడెం ప్రధాన రహదారిలో సుజాతనగర్ సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు, బైకులు ఒకే చోట ఆగిపోవడం, షాపులు రోడ్డు పక్కన విస్తరించడం వల్ల వాహనాలకు వెళ్లడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తాజాగా ఖమ్మం నుంచి వస్తున్న ఒక బస్సు, మరొక బస్సు తప్పించుకోవడానికి సడన్ బ్రేక్ వేయడంతో పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. గతంలోనూ ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగినట్లు ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. స్టేట్ బ్యాంకు ముందు జరిగిన రోడ్డు ప్రమాదం, అలాగే ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇంకా స్థానికులను కలచివేస్తున్నాయి. "ఈ సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారిస్తే, రోడ్డు ప్రమాదాలు తగ్గవచ్చు" అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోడ్డు మధ్యలో వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ లోపం వంటివి తొలగిస్తే ప్రయాణికుల భద్రతకు తోడ్పడుతుందని వారు కోరుతున్నారు.


## ఘనంగా శ్రీకృష్ణ దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు



**చిన్న శంకరంపేటఆగస్టు 16(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ గోకులం దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, శ్రీ గోకులం సామాజిక సేవా సంస్థ, యాదవ విద్యావంతుల వేదిక, శ్రీకృష్ణ యాదవ సంఘం, ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు స్వామివారి ఉత్సవిగ్రహాన్ని స్థానిక గణపతి దేవాలయం నుండి వేద పండితుల మంత్రోచ్ఛారణల తో భాజా భజంత్రీలు, భజన సంకీర్తనల, మధ్య ఊరేగింపుగా శ్రీకృష్ణ దేవాలయం వరకు తీసుకువచ్చారు, దేవాలయం వద్ద ధ్వజారోహణం నిర్వహించారు, అనంతరం స్వామివారికి అభిషేకం, అలంకరణ, శతనామావళితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు, దేవాలయ ప్రాంగణంలో చాలామంది చిన్నారులు శ్రీకృష్ణుని వేషాధారణతో తరలివచ్చారు, ఈ సందర్భంగా శ్రీగోకుళం ట్రస్ట్ ఫౌండర్ యాదగిరి యాదవ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి లు మాట్లాడుతూ జీవరాశులన్నీ కూడా సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వారు స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు, దేవాలయం అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అందరి సహకారంతోనే దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని వారన్నారు, దేవాలయం ఇంతింతై వటుడింతై అన్న విధంగా దినదిన అభివృద్ధి పరచడం జరుగుతుందని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట యాదవ్, శ్రీ గోకులం ట్రస్ట్ ఫౌండర్ పూలపల్లి యాదగిరి యాదవ్, సభ్యులు దయానంద్ యాదవ్ పోచయ్య యాదవ్ రాములు యాదవ్ శేఖర్ యాదవ్ కిషన్ యాదవ్ సంజీవ్ యాదవ్ మహేష్ యాదవ్ రమేష్ యాదవ్ తో పాటు స్థానిక మాజీ సర్పంచ్లు రాజిరెడ్డి, కుమార్ గౌడ్, అయ్యవారి లక్ష్మణ్, ఎన్నారై చంద్రశేఖర్, ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మహాకాళి దేవాలయ నిర్మాణానికి సహకరించండి



**చిన్న శంకరంపేట ఆగష్టు 16 (మన వార్తప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ గోకులం దేవాలయ పదవ వార్షికోత్సవ ఉత్సవాలకు శ్రీశ్రీశ్రీ మహాకాళి దేవాలయ కమిటీ చైర్మన్ కావేరి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం ఆయనను శ్రీ గోకులం ట్రస్ట్ ఫౌండర్ యాదగిరి యాదవ్ శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో 14 అడుగుల శ్రీశ్రీశ్రీ మహాకాళి అమ్మవారి దేవాలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని దాతల సహకారంతో దేవాలయాన్ని నిర్మించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు, దేవాలయాన్ని ఏప్రిల్ 26 2024న నిర్మాణం ప్రారంభించడం జరిగిందని తనకు యాక్సిడెంట్ జరిగిన సమయంలో ఏ ఆసుపత్రికి వెళ్ళినా బ్రతకడు అని చెప్పడంతో గురువుగారి మాటతో అమ్మవారిని నమ్ముకుని ధ్యానం చేయడంతో బ్రతకడం జరిగిందన్నారు, అమ్మవారి పై నమ్మకంతో తూప్రాన్ నుండి మొదలుకొని నాగపూర్, కాశి, గయా, సింహాచలం, రామేశ్వరం, వరకు సైకిల్ యాత్ర చేయడం జరిగిందని అదేవిధంగా జలాల్పూర్ నుండి జమ్మూ వైష్ణవి మాత దేవాలయం వరకు సాష్టాంగ నమస్కారం యాత్ర నిర్వహించామని, అనంతరం అమ్మవారి ప్రతిష్ట చేసుకోవడం జరిగిందన్నారు, దేవాలయ నిర్మాణానికి దాతలు వస్తురూపమైన, ధన రూపేనా, అందజేయాలని కృష్ణశిల రాయితో దేవాలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారూ, ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మహాకాళి దేవాలయ కమిటీ చైర్మన్ కావేరి సత్యనారాయణ తో పాటు గౌరవ అధ్యక్షులు అయ్యోరి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గుత్తి సుదర్శన్, కోశాధికారి కరణం శ్రీనివాస్, వడ్లూరి చంద్రయ్య, కొవ్వూరి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

## రాజన్న గుడి ముందు కొనసాగుతున్న మట్టి శిథిలాల తొలగింపు పనులు








**వేములవాడ ఆగష్టు 16 (మన వార్త ప్రతినిధి)**

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం వేములవాడలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రభుత్వం రూ.47 కోట్లు మంజూరు చేసి, ఆలయం ఎదుటి రోడ్డును 80 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే 254 ఇళ్లు, దుకాణాలు తొలగించగా... మట్టివ్యర్థాల తొలగింపుకు రూ.22 లక్షలు కేటాయించింది. ఈ పనుల నిమిత్తం 45.5 శాతం తక్కువ ధరకు టెండర్ దక్కించుకున్న హైదరాబాద్‌కు చెందిన సంస్థ, మట్టి వ్యర్థాల తొలగింపు పనులను ముమ్మరంగా ప్రారంభించింది. ఇక వారం రోజుల్లో వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు గడువు విధించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తును మోహరించారు. అంతిమంగా... భక్తులకు మరింత సౌకర్యంగా మారనున్న ఈ విస్తరణ పనులు, వేములవాడ అభివృద్ధికి మరింత దోహదపడనున్నాయని అధికారులు అంటున్నారు.

## మహిళా శక్తి కింద ఫర్టిలైజర్ దుకాణాలు ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**గంభీరావుపేట. ఆగస్టు 16 మనవార్త ప్రతినిధి..**

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం విజయలక్ష్మి గ్రామైఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయ కేంద్రము ప్రారంభోత్సవ కార్యక్రమం కు హాజరై ఎరువులు%డ% విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని సూచించారు. జిల్లాకు సరిపడా యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, డిఆర్డిఓ శేషాద్రి ,తహశీల్దార్ మారుతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్,తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులను దూషించిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి టీజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్




**కమలాపూర్ ఆగస్ట్ 16 మన వార్త ప్రతినిధి**

పాత్రికేయ మీడియా, విలేకర్లపై అసభ్యపదజాలం తో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న జంగిలి రాజేష్ అనే వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐ ఈ హరికృష్ణ కి కంప్లైంట్ చేసిన అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ సమాజం లో కీలక పాత్ర పోషించే పాత్రికేయ మీడియా విలేకరులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని ఆయన అన్నారు. నేటి సమాజం లో పాత్రికేయులది కీలకమైన పాత్ర అని పాత్రికేయ మీడియా విలేకరులను దూషిస్తూ అవమానపరుస్తూ సోషల్ మీడియాలో గాని వాట్సాప్ గ్రూపులలో గాని పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలకు అర్హులవుతారని ఆయన అన్నారు. కమలాపూర్ కి చెందిన జంగిలి రాజేష్ అనే వ్యక్తి పాత్రికేయులను , పాత్రికేయ వృత్తిని అవమాన పరుస్తూ విలేకరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును భంగం కలిగించే విధంగా అసభ్య పదజాలంతో పాత్రికేయ మిత్రులను జంతువులతో పోలుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ శునకానందం పొందుతున్నాడని అతనిపై పోలీసులు తగు చర్యలు తీసుకుని చట్టపరమైన జర్నలిస్ట్ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్ష పడేలా చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విలేకరులని ఏ వ్యక్తి గాని అవమానపరిచే విధంగా మాట్లాడితే ఇకనుండి సహించేది లేదని వారికి చట్ట పరంగా తగు బుద్ధి చెబుతామని ఆయనహొఅన్నారు.

## యూరియా కోసం వర్షంలో రైతులకు తప్పని తిప్పలు...



**చేగుంట ఆగష్టు 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

వర్షంలోనూ రైతులకు యూరియా కోసం తిప్పలు తప్పడంలేదు చేగుంట మండల కేంద్రంలోని రైతు సేవ సంఘం వద్ద యూరియా వచ్చిందన్న సమాచారంతో రైతులు వర్షం లోను తడుస్తూ యూరియా కోసం ఎగబడి వరసలో నిలబడ్డారు, ఓవైపు ప్రభుత్వం యూరియా కొరత లేదని సూచిస్తున్న మరోవైపు మాత్రం రైతులకు యూరియా దొరకడం లేదు యూరియా వచ్చిందన్న సమాచారం వస్తే చాలు సినిమా టాకీస్ ల వద్ద క్యూలో నిలబడ్డట్టు రైతు ఎరువుల కోసం నిలబడడం కనిపిస్తుంది, ఒకచోట టోకెన్ల కోసం వర్షంలో ఉంటే, మరోచోట మందు బస్తాల కోసం వరుసలో నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది, అధికారులు మాత్రం రైతులకు సరిపడా యూరియా ఉన్నదని చెబుతున్న ఇక్కడ మాత్రం యూరియా తిప్పలు తప్పడం లేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా కోసం తిప్పలు లేకుండా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



**పెబ్బేరు.ఆగస్టు16 (మనవార్త ప్రతినిధి)**

తెలంగాణ బహుజన మొదటి మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఆగస్టు 18 వ తేదీ సోమవారం రోజు ఉదయం 8 గంటలకు పెబ్బేరుసుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కార్యక్రమనీ నిర్వహించడం జరుగుతున్నది. ఇట్టి కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గౌడ పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడసంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు పొన్నంప్రభాకర్ గౌడ్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణంచడం హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నర్సయి పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి రేవతి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా ప్రభుత్వం నియమిచడం హర్షించదగిన విషయము. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం. అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,ఎస్ రామన్ గౌడ్. మాజీ శివశంకర్ గౌడ్, సురేందర్ గౌడ్, ఉమేష్ గౌడ్, రమేష్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్.రాజా గౌడ్.జి భాస్కర్ గౌడ్, ఎన్ వెంకటేష్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు...



**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.....**

**-బొల్లారం, చందుర్తిలో ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం, హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్.....**

**వేములవాడ , ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి )**

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాఖాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శ్రీ శివరామ, చందుర్తిలో తులసి గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు విత్తనాలు దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డీఆర్డీఓ శేషాద్రి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా సభ్యుల అరెస్టు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి)**

చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లోకి 12.08.2025న, ముసుగులు ధరించిన ఆరుగురు గుర్తు తెలియని సాయుధ నేరస్థులు చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లోకి ప్రవేశించారు. వారు డిప్యూటీ మేనేజర్ సతీష్ కుమార్‌పై కాల్పులు జరిపారు, అతని ఎడమ మోకాలికి గాయమైంది మరియు బంగారు పూతతో కూడిన వెండితో సహా దాదాపు 10 కిలోల వెండి వస్తువులను దోచుకున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. చందానగర్ ఖ/o 11(2), 115(2), 127(2), 324(3), 310(2), 351(3) దీచీూ సెక్షన్ 25(1-), 27(1) ఆయుధ చట్టంలో %జతీ.చీశీ%.890/2025లో కేసు నమోదు చేయబడింది. హైదరాబాద్‌లోని చందా నగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లో దోపిడీ నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు మరియు సుమారు 900 గ్రాముల బరువున్న వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తులో (7) మందిని గుర్తించారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు: 1. ఆశిష్ కుమార్ సింగ్, వయస్సు: 22 సంవత్సరాలు, సరణ్ జిల్లా, బీహార్ రాష్ట్రం. 2. దీపక్ కుమార్ సా, వయస్సు: 22 సంవత్సరాలు, సరణ్ జిల్లా, బీహార్ రాష్ట్రం. 3. ఇతర నేరస్థులు. బీహార్‌కు చెందిన నిందితులు హైదరాబాద్‌లోని బంగారం మరియు వజ్రాల ఆభరణాల దుకాణాలను తుపాకీలను ఉపయోగించి దోచుకోవాలని ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లో వెల్డింగ్ కార్మికుడైన వారి సహచరుడు దీపక్ కుమార్ సా సహాయంతో, వారు 31.07.2025న జీడిమెట్లలోని ఆస్బెస్టాస్ కాలనీలో వసతిని అద్దెకు తీసుకుని, రెండు సెకండ్ హ్యాండ్ బైక్‌లను కొనుగోలు చేసి, చందానగర్‌లోని షోరూమ్‌లను పరిశీలించారు. చివరకు వారు ఖజానా జ్యువెలర్స్‌లో దోపిడీకి పాల్పడ్డారు. తరువాత, నిందితుడు ఆశిష్ కుమార్ సింగ్‌ను మహారాష్ట్రలో అరెస్టు చేశారు మరియు అతని సమాచారం ఆధారంగా, బస, వాహనాలను ఏర్పాటు చేసిన మరియు లక్ష్యాలను గుర్తించడంలో సహాయపడిన దీపక్ కుమార్ సాహ్‌ను కూడా అరెస్టు చేశారు. ఆభరణాల దుకాణాల నిర్వహణ సంస్థలు పని వేళల్లో తగిన భద్రతా వ్యవస్థను కలిగి ఉండాలని మరియు అటువంటి సంఘటనలను నిరోధించడానికి వారి దుకాణాల వద్ద మరియు సమీప పోలీస్ స్టేషన్లలో చొరబాటు హెచ్చరిక ప్యానెల్‌ను కలిగి ఉండాలని సూచించబడింది. పైన పేర్కొన్న అరెస్టులు సైబరాబాద్ పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో సైబరాబాద్‌లోని ఎస్ సో టి , సీసీస్, ఎల్ అండ్ ఓ సిబ్బంది సంయుక్త ప్రయత్నాలతో జరిగాయి. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,మాధపూర్ జోన్,సైబరాబాద్.

## శ్రీరంగాపురంలో అట్టహాసంగా కృష్ణాష్టమి వేడుకలు



**శ్రీరంగాపురం ఆగస్టు 16 : ( మన వార్త ప్రతినిధి)**

శ్రీరంగాపురం మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు శ్రీరంగాపురం యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఉదయం శ్రీకృష్ణుడికి మాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం శ్రీకృష్ణుని శోభాయాత్ర భారీ జన సంద్రోహంతో నిర్వహించడం జరిగింది. ఈ శోభాయాత్రలో పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,మహిళల బొడ్డెమ్మలు,యాదవ సోదరుల అలైబలై ఆకర్షణగా నిలిచాయి. అనంతరం యాదవ సోదరులు శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం దగ్గర ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించి,తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ యువజన సంఘం అధ్యక్షులు చింతలయ్య,గౌరవ అధ్యక్షులు నక్క భాస్కర్,ప్రధాన కార్యదర్శి పెండెం సతీష్ యాదవ్ మరియు యాదవ యువజన సంఘ సభ్యులు,మండల ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి వేడుకలు



**గజ్వేల్ ఆగస్టు 16 మన వార్త ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల భాజపా పార్టీ కార్యాలయంలో ఈరోజు భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్పేయి గారి వర్ధంతి వేడుకలు ఘనంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు ఈ దేశానికి చేసినటువంటి సేవలను గుర్తుచేసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని వారి ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్ గారు నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ గారు కోదాడ శ్రీనివాస్ రెడ్డి పెండ్యాల శ్రీనివాస్ మర్కంటే ఏగొండ కొన్ని రాజశేఖర్ రెడ్డి భాస్కర్ రెడ్డి పవన్ కుమార్ నరసింహ సురేష్ రవి కుమార్ మహిళా మోర్చా నాయకురాలు సుమతి మమత నాయకులు ఢిల్లీ నవీన్ నరసింహ చారి కాశమైన రమేష్ నరేష్ గుప్తా సూర్యారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**చందుర్తి, ఆగష్టు 16, (మన వార్త )**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోగాపూర్ గ్రామ యువకులు శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం గ్రామంలోని బస్టాండ్ ఎదురుగా ప్రధాన చౌరస్తాలో ఉట్టి కొట్టే కార్యక్రమం లో యువకులు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కళాభారతిలో అనంతారం రాధాకృష్ణ భజన బృందం..



**ఇల్లంతకుంట, ఆగస్టు 16 (మన వార్తా ప్రతినిధి ):**

కరీంనగర్‌లో జిల్లా లోని శనివారం కళా భారతి లో "సకల కలల సంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా,ఇల్లంతకుంట మండలం,అనంతారం గ్రామానికి చెందిన రాధాకృష్ణ భజన బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తి గీతాలను పాడింది. ప్రేక్షకులు భజనాలను ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల రాధాకృష్ణ భజన బృందం ప్రేక్షకులు చూసి తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవడంతో పలువురు ప్రేక్షకులు అభినందనలు తెలియజేశారు. భక్తిగీతాలు,కీర్తనలు మరియు చిన్నారుల సంగీత ప్రదర్శనలు కలిసి ప్రేక్షకులకు ఆనందాన్ని ఇచ్చాయి. నిర్వాహకులు రాధాకృష్ణ భజన బృందానికి ప్రత్యేకంగా సత్కరించి ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ భజన బృందం సభ్యులు వికృతి రవీందర్,గరిగే లక్ష్మణ్,ఆక్కెం ఎల్లయ్య, కుమ్మర వేణి సత్యనారాయణ,ఉత్కం చంద్రమౌళి-తారవ్వ,మహిళా మూర్తులు,కళా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి చిత్రపటానికి ఘన నివాళి



**జమ్మికుంట, ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి ):**

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి దేశ రాజకీయాల్లో అజాత శత్రువు గా పేరు తెచ్చుకున్న మహా నాయకుడిని, తాను కవి, వక్త గా తన వ్యాసాలతో ఉపన్యాసాలతో అధికార, విపక్షాల నేతలను కూడా మంత్రముగ్ధులను చేసేవారని చెప్పారు. 1996లో మొదటిసారిగా ప్రధానమంత్రి మంత్రిగా కేవలం 13 రోజులు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత 1998లో సంకీర్ణ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభంలో ఒక ఓటుతో ప్రభుత్వం పడిపోయిన కూడా ఏ ఎంపీలను అధికార కాంక్ష తో కొనుగోలు చేయకుండా మళ్ళీ ఎన్నికలకు వెళ్ళారని అలాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, కాసర్ల రాములు, సందా మహేందర్, సిరియాల విజయ్ పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సిఎంఆర్ఎఫ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి. ఆగస్టు 16 మన వార్తా ప్రతినిధి**

వెల్దండమండలం తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోతేపల్లి గ్రామానికి చెందిన అశ్వినికి గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కు ను బిఆర్ఎస్ నాయకులు కొండల్ ఆధ్వర్యంలో 25,500/-రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు తగుళ్ల కొండల్ యాదవ్,శ్రీనివాస,చిన్న సైదయ్య,వావిల్ల కొండల్, మార్కండేయుడు,శోభన్ చారి,తిరుపతయ్య,శేఖర్,కుమార్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బొగత జలపాతం వద్ద పర్యాటకులకు ఇబ్బందులు



**-రైడర్ వాహనం ఏర్పాటు చేయకపోవడంతో జలపాతం వద్దకు నడుచుకుంటూ వెళ్ళివస్తున్న పర్యాటకులు...**

**-వికలాంగులు,వృద్ధులకు తిప్పలు...**

**వాజేడు ఆగస్టు 16 మనవార్త**

బొగత జలపాతం వద్ద అటవీ శాఖ అధికారులు వాహనాలు నిలుపుదల చేయు ప్లేస్ నుండి బొగత జలపాతం వరకు పర్యాటకులను తీసుకెళ్లివచ్చు రైడర్ వాహనం ఏర్పాటు చేయపోవడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పర్యాటకులు నడుచుకుంటూ వెళ్లి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు.ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగరా బొగత జలపాతంను చూడడానికి శనివారం రోజున పర్యాటకులు పెద్ద ఎత్తున తరలి రావడంతో అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వికలాంగులకు,వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.హైదరాబాద్ నుండి ఆర్.జీ.కే మూర్తి అను వృద్ధుడు అనారోగ్యంతో నడవలేక ఇబ్బంది పడ్డాడు.మనవార్త ప్రతినిధితో అటవీ శాఖ అధికారులు ఏదైనా వాహనం ఏర్పాటు చేస్తే జలపాతం అందలను చూడడానికి వస్తున్న పర్యాటకులకు,అనారోగ్యంతో ఉన్న వృద్ధులకు,వికలాంగులకు బాగుంటుందని తెలిపారు. పర్యాటకులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దగ్గర 20 రూపాయలు,ఫోర్ విలర్ కు 30 రూపాయల చొప్పున ఎంట్రన్స్ కు తీసుకుంటున్నారు కానీ రైడర్ వాహనం ఏర్పాటు చేయడం లేదని,అటవీ శాఖ అధికారులు స్పందించి వాహనం ఏర్పాటుహొచేయాలని కోరారు.

# మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ సమావేశం



**వాజేడు ఆగస్టు 16 మనవార్త**

ఎంఆర్పిఎస్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలోని శనివారం రోజున వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో సమావేశం అయ్యారు.వావిలాల స్వామి మాదిగ వాజేడు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అధ్యక్షతన నిర్వహించగా ఆ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతాల రమేష్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు వికలాంగులకు,వృద్ధులకు,వితంతువుల ఆసరా పెన్షన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలనీ సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్ లో జరగబోయే వృద్ధుల, వితంతువుల,వికలాంగుల బహిరంగ సభకు ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో హామీ ఇచ్చి తపించు కుంటూదని వికలాంగులకు 6 వేలు,వృద్ధులకు 4 వేలు,వితంతులకు 4 వేలు,ఒంటరి మహిళలకు 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడాల్సి ఉంటుందని ప్రజలకు పిలిపునిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన వికలాంగుల, వితంతు వృద్ధుల నూతన కమిటీలు నిర్మాణం చేయడం జరిగింది.వివెచ్ పివెచ్ గ్రామ కమిటీ అధ్యక్షురాలు చెన్నం చిలుక,ఉపాధ్యక్షురాలు గౌతమి, వితంతువుల నూతన కమిటీ అధ్యక్షురాలు చెన్నం సమ్మక్క,ఉపాధ్యక్షురాలు చెన్నం నర్సు, ప్రధాన కార్యదర్శి జాడి పార్వతి, వృద్ధుల నూతన కమిటీ అధ్యక్షులు చెన్నం నరసయ్య,ఉపాధ్యక్షులు పెద్దలాలయ్య,ప్రధాన కార్యదర్శి సత్యానందం, కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఇబ్బందులు...



**చిన్న శంకరంపేట ఆగష్టు 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలంలో రైతులకు యూరియా కోసం ఇబ్బందులు తప్పడం లేదు శనివారం మండలంలోని సూరారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా బస్తాల కోసం రైతులు క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడి ఉన్నారు, ఒకరికి రెండు చొప్పున యూరియా బస్తాలను ఇచ్చేందుకు టోకెన్లను ఇవ్వడంతో వచ్చిన లారీ యూరియా రైతులకు సరిపోకపోవడంతో రైతుల తోపులాట చోటు చేసుకుంది దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది, వారం రోజుల నుంచి యూరియా కోసం పడి కాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు కోరారు, కొంతమందికి యూరియా అందడంతో మరి కొంతమంది రైతులు నిరాశతో వెనక్కి తిరిగి వెళ్లారు,

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**-తహశీల్దార్ మాలతి...**

**చిన్న శంకరంపేట ఆగష్టు 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మాలతి అన్నారు శనివారం చిన్న శంకరంపేట మండలంలోని దరిపల్లి, జంగారాయి, జంగార్రై తండా, సూరారం, తదితర గ్రామాలలో తహశీల్దార్ మాలతి పర్యటించారు, సూరారం ధర్పల్లి రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జిని ఆమె పరిశీలించారు, రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులకు రవాణా జాగ్రత్తలపై ఆమె ప్రయాణికులకు పలు సూచనలు అందజేశారు, పురాతన ఇళ్లను సందర్శించి బాధితులకు అప్రమత్తంగా ఉండేందుకు పలు సూచనలు అందజేశారు, వర్షాల దృష్ట్యా ప్రజలు బయటకు వెళ్ళవద్దని పురాతన ఇండ్ల లో ఉండకూడదని ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే పునారావసం కల్పిస్తామని ఆమె అన్నారు, గ్రామాలలో ఏమైనా సమస్యలు ఏర్పడితే పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బందికి పోలీస్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు, వర్షాభావ పరిస్థితులపై ప్రజలకు వివరించి పలు సూచనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న కారు స్వాధీనం నలుగురు పై కేసు నమోదు




**తలకొండపల్లి,ఆగస్టు 16 మన వార్త ప్రతినిధి**

ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం తలకొండపల్లి ఎక్స్ రోడ్ దగ్గర తలకొండపల్లి ఎస్సై కె.శేఖర్ మరియు వారి సిబ్బంది వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక స్విఫ్ట్ కారు కడ్తాల్ వైపు నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్ వైపు వస్తుండగా అట్టి స్విఫ్ట్ కారును పోలీసులు ఆపుతుండగా కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారు ఆపి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని చెక్ చేయగా ఒక పార్సెల్ కవర్ అనుమానాస్పదంగా కనిపించింది.దాంతో పోలీసులు దాన్ని కట్ చేసి చూడగాఅందులో నుంచి ఘాటైన వాసన కాగిన గంజాయి ఉంది.వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయిని,మరియు ఒక స్విఫ్ట్ కారును మరియు రెండు సెల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకొని నిందితుల గురించి తెలుసుకునగాతలకొండపల్లి గ్రామానికి చెందిన పద్మ వెంకటేష్, కట్టమళ్ల రఘువరన్ గా గుర్తించారు.తర్వాత ఈ గంజాయి మీకు ఎక్కడి నుంచి వచ్చిందని ఇద్దరినీ విచారించగాపద్మ వెంకటేష్ స్నేహితులు హైదరాబాద్ ఉప్పల్ ప్రాంతానికి చెందిన జోగు రాజు పిల్లి ప్రణయ్ అనే నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 287 గ్రాముల గంజాయి,ఒక స్విఫ్ట్ కారు, ఒక స్కూటీ మరియు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితులను ఈ రోజు రిమాండ్ కు తరలించారు.కేసు లో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ కె.శేఖర్, క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా, కానిస్టేబుల్ శ్రీను, శ్రీనివాస్ ను సీఐ అబినందించారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నవై.వెంకటేశం ను సన్మానించిన నాయకులు...



**నిజాంపేట ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి నరేందర్)**

వంజరి కులంలో విశేష సేవలు అందజేసిన తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు ఎదుగని వెంకటేశం కు తార్నాకలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వంజరి సంఘం భవనంలో సన్మానించి ఉత్తమ పురస్కారాన్ని అందించారు.దీంతో నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వంజరి కుల బాంధవులకు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయన ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్,నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,ఆప్కారి తిరుమయ్య, సామల మహేష్,భూమా గౌడ్, రాజేందర్ గౌడ్,రాజిరెడ్డి,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నార్సింగి ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామం లో జర్నలిస్టు జనగామ అనిల్ గౌడ్ ఇంట్లో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన వేడుకల్లో కృష్ణుడు,గోపికల వేషధారణల్లో చిన్నారులు సందడి చేశారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పూజారులు మాట్లాడుతూ భాద్రపద మాసం అష్టమి రోజు హిందూ భక్తులు ఎంతో ఆరాధనతో జరుపుకునే పండుగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అని అన్నారు.మనము అందరము శ్రీకృష్ణుడి యుగములో సనాతన ధర్మంలో దైవీ గుణాలతో 16 కలలతో సంపూర్ణంగా సంపన్నంగా తయారై శ్రీకృష్ణపురిలోకి వెళ్లాలి అని నైతిక విలువలను దారుణ చేసుకుని శ్రీకృష్ణుడిని లోని దైవీగునాలను మనము అందరము ఆచరణలో తెచ్చుకున్నట్లైతే ప్రతి ఇల్లు గోకులం లాగా ప్రతి ఒక్క వ్యక్తి శ్రీకృష్ణుని లాగా గుణదారిగా మారుతారు అప్పుడు ప్రతి తల్లి ఆనందంగా ఉంటుంది కృష్ణుడి ఇలాంటి స్నేహితుడు కృష్ణుడి లాంటి సోదరుడు కృష్ణుడి లాంటి పుత్రుడు కృష్ణుడు లాంటి గొప్ప దివ్య గుణదారి అయిన వ్యక్తి మనతో ఉంటే అందరూ సంతోషంగా శాంతిగా జీవించగలుగుతారుని అన్నారు.

# రెండవసారి బిజెపి జిల్లా సెక్రెటరీగా శ్రీనివాస్ నియామకం..



**నిజాంపేట ఆగష్టు 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా టీం ని ప్రకటించడం జరిగింది. జిల్లా జనరల్ సెక్రటరీ గా నిజాంపేట మండలం బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన చిమ్మనమైన శ్రీనివాస్ ను రెండవసారి నియమించడం జరిగింది. ఇందుకు గాను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ లకు ధన్యవాదా లు తెలిపారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ లో సమూచిత స్థానం ఉంటుందని అలాగే పార్టీ అభివృద్ధి కోసం మరియు ప్రజా సమస్యల మీద అను నిత్యం పోరాడుతనని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దంక మోగిస్తామని, అన్నారు.

## శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...



**చేగుంట ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రమైన శ్రీకృష్ణవేణి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, రాధాగోపిక వేషధారణతో పిల్లలు ఎంతగానో ఆకట్టుకున్నారు, పాఠశాల డైరెక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, పాఠశాలలో ఉట్టి కొట్టుడు తో పాటు శ్రీకృష్ణ గోపిక వేషధారణతో పిల్లలను అలంకరించడం జరుగుతుందని పిల్లలందరూ కూడా పండుగ వచ్చిందంటే ఎంతో సంతోషంగా ఉంటారని ఆయన అన్నారు పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తల్లిదండ్రులు కూడా తమ సహకారం అందిస్తున్నందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజు, రేణుక, లింగమూర్తి, ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి..




**జమ్మికుంట/హుజూరాబాద్,ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి):**


హుజురాబాద్ పట్టణంలోని పాతవాడకు చెందిన పంజాల కృష్ణ( 34 ) అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన వనం హరీష్ అనే అతనికి రూ.25 లక్షలు తన స్నేహితుల దగ్గర తన దగ్గర డబ్బులు కలుపుకొని ఇవ్వగా, డబ్బులను పంజాల కృష్ణ అడగగా వనం హరీష్ పంజాల కృష్ణతో గొడవపడి దుర్భాషలాడగా మనస్థాపం చెందిన పంజాల కృష్ణ హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో ఈ నెల 03వ తేదిన రాత్రి గడ్డి మందు త్రగాడు.అతని హుజురాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించి, ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి మమత హాస్పిటల్ జమ్మికుంట కు, అక్కడి నుంచి ఆదిత్య హాస్పిటల్ హనుమకొండ కు, అక్కడినుండి నిమ్స్ ఆస్పత్రి హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పంజాల కృష్ణ భార్య పంజాల తిరుమల ఇచ్చిన దరఖాస్తుపై వనం హరీష్ పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్...





**జమ్మికుంట, ఆగస్టు 16( మన వార్త (ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.ఆ కృష్ణుడిని కోరుకున్నారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట,హుజురాబాద్ పట్టణాల్లో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఉదయం మా ఇంట్లో కూడా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం జరిగిందని,ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.చిన్నారులు శ్రీ కృష్ణుని వేషధారణలో ఉండగా వారిని దగ్గరికి తీసుకుని ముచ్చటించారు,మరోవైపు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్,టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్,నిర్వాహకులు రాజు యాదవ్,పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబేజీ తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



క్యాబేజీని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయంటున్నారు నిపుణులు. క్యాబేజీలో పోషకాలు అధికంగా ఉంటాయి. క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కె మరియు సి ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థ మద్దతు, ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి. క్యాబేజీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, అనేక రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్యాబేజీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది హైడ్రేషన్, బరువు నిర్వహణకు సరైన ఆహారంగా ఉపయోగపడుతుంది. క్యాబేజీని క్రమం తప్పకుండా మీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి పోషకాలు అందుతాయి. 1. మధుమేహం: క్యాబేజీలోని యాంటీహైపెర్లైసీమిక్ లక్షణాలు డయాబెటిక్ నెఫ్రోపతీని తగ్గిస్తాయి. అదనంగా, ఇది మధుమేహాన్ని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. 2. క్యాన్సర్ నివారణ: క్యాబేజీలోని గ్లూకోసినోలేట్స్, ఇతర కూరగాయలలో సల్ఫర్ కలిగిన సమ్మేళనాలు ఉంటాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది కొన్ని క్యాన్సర్లను నివారిస్తుంది. 3. మెరుగైన జీర్ణక్రియ: క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. కడుపు, పేగు లైనింగ్‌ను బలపరుస్తుంది. కడుపు పూతలని నయం చేయడంలో సహాయపడుతుంది. తద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది. కేలరీలు తీసుకోవడం తగ్గిస్తుంది. 4. వాపు: క్యాబేజీలోని రసాయనాలు కణజాల వాపును తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, అల్జీమర్స్ వంటి వ్యాధులను నిరోధించడంలో సహాయపడతాయి. 5. గుండె ఆరోగ్యం: క్యాబేజీ రక్తపోటును తగ్గిస్తుంది. తద్వారా యువత, మధ్య వయస్కులలో గుండె జబ్బులు, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# కిడ్నీస్టోన్స్‌తో బాధపడుతున్నారా..!



కిడ్నీ స్టోన్స్ సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఇది సర్వసాధారణం ముఖ్యంగా ఈ సమస్య ఎక్కువగా పురుషులలో ఉంటుంది. అయితే ఇలా కిడ్నీల్లో రాళ్లు రావడానికి ముఖ్య కారణం ఎక్కువగా వాటర్ తీసుకోకపోవడం, మంచి ఆహారం తీసుకోకపోవడం అందువలన వైద్యులు మంచి పోషక విలువలు ఉన్న ఫుడ్ తీసుకోవాలని చెబుతుంటారు. అంతే కాకుండా కుంటుంబం చరిత్ర వలన కూడా వస్తాయి. అలాగే ఉప్పు అధికంగా తీసుకోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది. ఇక మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే కనిపించే ప్రారంభ లక్షణాలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. కిడ్నీల్లో రాళ్లు ఉంటే పొట్ట దిగువన లేదా ఎవగువ భాగంలో శరీరంలో వెనుక భాగంలో విపరీతమైన నొప్పివస్తుంది. మూత్ర విసర్జన చేసే సమయంలో కూడా నొప్పి, ఇబ్బందిగా అనిపించడం జరుగుతుందంట. అంతే కాకుండా మూత్రం రంగు మారడం, వాంతులు, వికారం, చలి జ్వరం లాంటి లక్షణాలు ఏవి కనిపించినా అవి కిడ్నీస్టోన్స్ ప్రారంభ లక్షణాలే అంటున్నారు వైద్యులు. ఈ లక్షణాలు కనిపిస్తే అస్సలే నెగ్లేట్ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలంట. లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నారు నిపుణులు.

# అధిక కొవ్వు వల్ల వచ్చే సమస్యలు



శరీరంలో ఎక్కువ కొవ్వు ఉంటే చాలా సమస్యలు వస్తాయి. అందుకే ఉదయం లేచిన తర్వాత నుంచి పరుగులు, రన్నింగ్ లు అంటూ చాలా కష్టపడతారు చాలా మంది.కొందరు ఏకంగా ఫుల్ డైట్ లో ఉంటారు. శరీరంలో కొవ్వు పెరిగితే దాన్ని కరిగించడం చాలా కష్టమే. ఒక్కసారి కొవ్వు వచ్చిందంటే కొవ్వు తగ్గించుకోవడానికి కష్టపడే వారిని చూస్తే వామ్మో కొవ్వు అని భయపడాల్సిందే. చెప్పడానికి సింపుల్ గా ఉన్న ఆ బాధ బరిస్తేనే అర్థం అవుతుంది. మరి ఈ కొవ్వు వల్ల వచ్చే సమస్యలు ఏంటో తెలుసుకుంటే మరింత టెన్షన్ అవుతుంది.. ఈ రోజుల్లో అధిక కొలెస్ట్రాల్ పెద్ద సమస్యగా మారుతుంది. దీని వల్ల కొందరు ప్రాణాంతక సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. నిశ్చల జీవన శైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి సమస్యల వల్ల అధికంగా కొలెస్ట్రాల్ పెరుగుతుంది.అయితే శరీర పనితీరుకు కొలెస్ట్రాల్ అవసరం. కానీ ఇందులో మంచి, చెడు కొలెస్ట్రాల్ లు ఉంటాయి. ఏదైనా ఉండాల్సిన పాళ్లల్లో ఉంటేనే శరీరానికి మంచిది. ఇక రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే ఆరోగ్య సమస్యలు మరింత వచ్చే ఆస్కారం ఉంది.శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువైతే లోపలి కండరాలల్లో తిమ్మిరి వస్తుందని, శరీర భాగాలు బలహీనంగా మారుతాయి అంటున్నారు నిపుణులు. గుండె కండరాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి, హార్ట్ అటాక్ వచ్చే ఆస్కారం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇక మెదడుకు సరఫరా అయ్యే రక్తంపై ప్రభావం పడి తలనొప్పి, మతిమరుపు వంటి సమస్యలు వస్తాయట. అంతేకాదు గ్యాస్, అజీర్ణం, చర్మంపై దురద, మగవారిలో లైంగిక శక్తి, మంట, వీర్యకణాలు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. కొలెస్ట్రాల్ ఉండే ఆహార పదార్థాలను తక్కువ తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. తక్కువ కొలెస్ట్రాల్ ఆహారాలను మాత్రమే తీసుకోవాలి. ఫ్రై చేసినా ఆహారం, నిలువ చేసిన ఆహారం వంటివి తీసుకోకపోవడం మంచిది. అంతేకాదు కొలెస్ట్రాల్ ఎక్కువ ఉన్న ఆహారాలు ఏంటి అని తెలుసుకోవాలి. మీ డైట్ లో ఆరోగ్యకరమైన ఆహారాలను చేర్చుకుంటూ కొలెస్ట్రాల్ తక్కువ ఉన్న ఆహారాలు తీసుకుంటే నో కొలెస్ట్రాల్ నియమం పెట్టుకోండి. అతి సర్వత్రా వర్జయేత్ అని గుర్తు పెట్టుకోండి.

# జీడిపప్పు కన్నా బలాన్నిచ్చే పప్పులు



అధిక శక్తి, అధిక బలం కలిగి ఉండే ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేవి బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా పప్పు, వాల్ నట్స్. వీటిలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, అల్ఫాలెనోనిక్ యాసిడ్ వంటి ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని అలాగే వీటిని తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చన్న సంగతి మనకు తెలిసిందే. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, సన్నగా ఉన్న వారు, ఎక్కువగా కష్టపడే వారు, బాడీ బిల్డింగ్ చేసే వారు ఈ గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ గింజలు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి ఇవి అధిక ధరలతో కూడుకున్నవి. వీటి ధర కిలో 1000 రూ. పైగా ఉంటుంది.వీటిని కొనుగోలు చేసి కుటుంబంలో అందరూ తినలేరు. అలాంటి వారు వీటికి బదులుగా ఇతర గింజలను కూడా తీసుకోవచ్చు. ఈ గింజలు బాదంపప్పు, జీడిపప్పు అంత శక్తిని, బలాన్ని కలిగి ఉండడంతో పాటు వాటి కంటే చాలా తక్కువ ధరలో లభిస్తాయి. ఇందులో మొదటిది పుచ్చగింజల పప్పు. స్వీట్ లలో, వంటలల్లో ఈ పప్పును ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇవి తక్కువ ధరలో మనకు లభిస్తాయి. అలాగే 100గ్రాముల పుచ్చగింజల పప్పులో 628 క్యాలరీల శక్తి ఉంటుంది. జీడిపప్పు, పిస్తా పప్పు కంటే వీటిలో శక్తి ఎక్కువగా ఉంటుంది. అలాగే పుచ్చగింజల పప్పులో మిగిలిన వాటి కంటే ఎక్కువగా దాదాపు 34 శాతం ప్రోటీన్ ఉంటుంది. మేక మాంసం, కోడి మాంసం కంటే కూడా ఇందులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. కనుక పుచ్చగింజల పప్పును నానబెట్టి తీసుకోవడం వల్ల ప్రోటీన్, శక్తితో పాటు మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. ఇక రెండవది పొద్దు తిరుగుడు గింజల పప్పు. 100గ్రాముల పొద్దుతిరుగుడు గింజలపప్పులో 556 క్యాలరీల శక్తి ఉంటుంది. అలాగే 18 నుండి 20 శాతం ప్రోటీన్ ఉంటుంది. అలాగే వీటిలో ఇతర గింజల కంటే విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల పొద్దుతిరుగుడు గింజలల్లో 35 మిల్లీగ్రాముల విటమిన్ ఇ ఉంటుంది. జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు త్వరగా వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉండాలనుకునే వారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడం మంచిది. ఇక మూడవ పప్పు గుమ్మడి గింజల పప్పు. 100గ్రాముల గుమ్మడి గింజలపప్పులో 570 క్యాలరీల శక్తి, 30శాతం ప్రోటీన్ ఉంటుంది. అలాగే ఈ గింజలల్లో జింక్ ఎక్కువగా ఉంటుంది. మన శరీరానికి 7 మైక్రో గ్రాముల జింక్ అవసరమవుతుంది. కానీ గుమ్మడి గింజలల్లో 7.7 నుండి 8 మైక్రోగ్రాముల జింక్ ఉంటుంది. మెదడు చురుకుగా పని చేయడానికి, మేధాశక్తికి, తెలివితేటలు పెరగడానికి జింక్ చాలా అవసరం. గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సినంత జింక్ లభిస్తుంది. ఈ విధంగా ఈ మూడు రకాల గింజలను తీసుకోవడం వల్ల చాలా తక్కువ ధరలో మన శరీరానికి కావల్సిన శక్తి, బలం లభించడంతో పాటు ఇతర పోషకాలు కూడా ఎక్కువగా లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# ఆల్కహాల్ మానేయలేకపోతున్నారా?



ఆల్కహాల్ వినియోగానికీ, కాలేయ ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉంది. ఎవరైతే ఆల్కహాల్‌ను అధికంగా తాగుతారో వారి కాలేయం త్వరగా చెడిపోయే అవకాశం ఉంటుంది. అధిక మొత్తంలో ఆల్కహాల్ తీసుకోవడం కేవలం కాలేయ ఆరోగ్యాన్నే కాదు, ఇతర ప్రధాన అవయవాల పనితీరును తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆల్కహాల్ సంబంధిత కాలేయ వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది. కాలేయ వ్యాధి ఏడాదికి రెండు మిలియన్ల మంది మరణించడానికి కారణం అవుతుంది. వీరిలో నాలుగు శాతం మంది కేవలం ఆల్కహాల్ కారణంగానే కాలేయ వ్యాధి బారిన పడి మరణిస్తున్నారు. అంటే ప్రతి 25 మందిలో ఒకరు ఆల్కహాల్ కారణంగానే ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలో మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల వల్ల, దీర్ఘకాలిక కాలేయ వ్యాధుల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య ఇతర దేశాలతో పోలిస్తే రెండు శాతం కంటే ఎక్కువగా ఉంది. అందుకే ఆల్కహాల్ ను పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉంది. ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ మద్యం మానలేక ఎంతోమంది ఆ అలవాటును కొనసాగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు ఆల్కహాల్ తాగుతున్నారు. దీనివల్ల ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యలతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఆల్కహాల్ మన శరీరంపై అనేక రకాలుగా ప్రభావాన్ని చూపిస్తుంది. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ఆల్కహాల్ తాగినప్పుడు అది పొట్ట, చిన్న పేగు గోడల ద్వారా రక్త ప్రవాహంలోకి కలిసిపోతుంది. అక్కడ నుంచి మెదడుకు చేరి కేంద్ర నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఆల్కహాల్ జీర్ణాశయంతర పేగులను ఇబ్బంది పెడుతుంది. పొట్ట, పేగుల లైనింగ్‌ను చికాకు పెడుతుంది. పొట్టలో పుండ్లు, అల్సర్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే శరీరానికి కావాల్సిన పోషకాలను గ్రహించే శక్తిని కూడా తగ్గిస్తుంది. దీనివల్ల ఆల్కహాల్ తాగే వారిలో

# విజయ్ దేవరకొండతో రొమాంటిక్ పిక్






టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా మధ్య ఉన్న బంధం గురించి చాలా కాలంగా పుకార్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జంట ఎప్పుడూ తమ వ్యక్తిగత జీవితంపై స్పష్టత ఇవ్వకుండా, నచ్చినట్లు తిరుగుతూ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఆగస్టు 15న రష్మిక షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ మాత్రం వీరి మధ్య ఉన్న కెమిస్ట్రీని తారా స్థాయికి తీసుకెళ్లింది. రష్మిక తన సోషల్ మీడియా ఖాతాలో విజయ్ దేవరకొండతో కలిసి దిగిన పలు ఫొటోలు షేర్ చేసింది. వీటిలో ఓ ఫోటో మాత్రం రొమాంటిక్ కోణాన్ని ఆవిష్కరిస్తుంది. ఈ పిక్ సడెన్‌గా చూసిన వారంతా వీళ్లిద్దరూ తమ రిలేషన్‌షిప్‌ను ప్రకటించేశారా? అనే సందేహంలో పడ్డారు. అయితే వాస్తవం ఏంటంటే, ఈ పిక్స్ 2018లో విడుదలైన 'గీత గోవిందం' సినిమా షూటింగ్ టైమ్‌లో తీసిన ఫొటోలే. ఈ మూవీకి ఏడేళ్లు పూర్తైన సందర్భంలో రష్మిక ఈ మధుర జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంది. ఆమె తన పోస్ట్‌లో "ఈ ఫొటోలు నా దగ్గర ఇప్పటికీ ఉన్నాయన్న విషయాన్ని నమ్మలేకపోతున్నాను. 'గీత గోవిందం' నా జీవితంలో చాలా ప్రత్యేకమైన సినిమా. 7 సంవత్సరాలు ఎలా గడిచాయో అర్థం కావట్లేదు," అంటూ భావోద్వేగంతో రాసింది. ఈ ఫొటోలు చూస్తూ నెటిజన్లు మాత్రం మరో కోణంలో కామెంట్లు పెడుతున్నారు. "విజయ్-రష్మిక లవ్ ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది", "మీ పెళ్లి కోసం ఎదురు చూస్తున్నాం", "ఫస్ట్ ఫొటో చూసే షాక్ అయ్యా" వంటి కామెంట్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. మరోవైపు 'గీత గోవిందం' అభిమానులు మాత్రం ఈ జంటను మళ్లీ స్క్రీన్‌పై చూడాలంటూ కోరుతున్నారు. గీత గోవిందం తర్వాత డియర్ కామ్రేడ్ అనే చిత్రంలో ఈ ఇద్దరు కలిసి నటించారు. గీత గోవిందం పెద్ద హిట్ కాగా, డియర్ కామ్రేడ్ మాత్రం అంతగా అలరించలేకపోయింది.


# కారణం లేకుండా ముక్కు నుంచి రక్తం వస్తుందా?






కొంతమందికి ఉన్నట్టుంది ఒక్కసారిగా ముక్కునుంచి రక్తం వస్తూ ఉంటుంది. అయితే కొంతమందికి ముక్కు నుండి రక్తస్రావం చాలా సాధారణం. అయితే కొన్నిసార్లు అది భయానకంగా ఉండవచ్చు. ముక్కు నుండి రక్తస్రావం రెండు రకాలు. ముక్కు ముందు భాగంలో ఉన్న రక్త నాళాల నుండి రక్తస్రావం జరిగినప్పుడు ముందు ముక్కు నుండి రక్తం వస్తుంది. అదేవిధంగా ముక్కు వెనుక భాగంలో ఉన్న రక్త నాళాల నుండి రక్తస్రావం జరిగినప్పుడు పృష్ఠ ముక్కు నుండి రక్తస్రావం సంభవించవచ్చు. అలాగే హిమోఫిలియా అనే వ్యాధి కారణంగా కూడా ముక్కునుంచి తరచూ రక్తం రావచ్చు. హిమోఫిలియా అంటే.. హిమోఫిలియా అనేది జన్యుపరమైన వ్యాధి. ఇది ప్రధానంగా మనిషి శరీరంలోని రక్తం పై ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి రక్తం త్వరగా గడ్డకట్టడం సాధ్యం కాదు. గాయం తగిలినప్పుడు రక్త ప్రవాహం అస్సలు ఆగదు. కొన్నిసార్లు రోగి తన ప్రాణాలని కూడా కోల్పోవలసి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 10,000 మందిలో ఒకరు దీని బారిన పడుతున్నారు. భారతదేశంలో హిమోఫిలియా.. భారతదేశంలో చాలా తక్కువ మంది మాత్రమే దీని బారిన పడుతున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదిక ప్రకారం భారతదేశంలో 80,000 - 100,000 వరకు తీవ్రమైన హిమోఫిలియా కేసులు ఉన్నాయని అంచనా. అయితే హిమోఫిలియా ఫెడరేషన్ ఇండియా (హెచ్ఎఫ్ఐ)లో నమోదైన మొత్తం కేసుల సంఖ్య కేవలం 19,000 మాత్రమే. హిమోఫిలియా లక్షణాలు.. సాధారణ గాయాలు, లోతైన గాయాల తర్వాత నిరంతర రక్తస్రావం కావడం, మలం/మూత్రంలో రక్తం కనిపించడం, కీళ్లలో నొప్పి, దృఢత్వం, ఎటువంటి కారణం లేకుండా ముక్కు నుండి రక్తస్రావం, భుజం లేదా మోకాలి పై గడ్డ ఏర్పడటం, చాలా కాలం పాటు తీవ్రమైన తలనొప్పి, విపరీతమైన అలసట హిమోఫిలియా వ్యాధి ప్రధాన లక్షణాలు. వీటిని అస్సలు విస్మరించకూడదంటున్నారు నిపుణులు. ఇవి ప్రాణాంతకం కూడా కావచ్చంటున్నారు. హిమోఫిలియా చికిత్స.. నిపుణుల అభిప్రాయం ప్రకారం హిమోఫిలియా లక్షణాలను ముందుగానే గుర్తిస్తే చికిత్స సాధ్యమవుతుంది. మందులతో పాటు, వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాలలో కూడా దీనికి చికిత్స అందించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం.. హీమోఫిలియా రోగులు మంచి డైట్ ఫాలో అవ్వాలంటున్నారు నిపుణులు. ఇది రక్తస్రావం నియంత్రించడంలో, రక్తం గడ్డకట్టడాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. హిమోఫిలియా వ్యాధి గ్రస్తులు తప్పనిసరిగా ఐరన్, ప్రొటీన్, కాల్షియం, విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు.

# నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది



**-నటి మృణాల్ ఠాకూర్..**
**-బాడీ షేమింగ్ వ్యాఖ్యలపై నెటిజన్లు, బాలీవుడ్ సెలబ్రిటీల నుంచి తీవ్ర విమర్శలు..**
**-ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ వేదికగా క్షమాపణలు చెప్పిన మృణాల్..**

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ గతంలో ఒక ఇంటర్వ్యూలో నటి బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయంపై మృణాల్ తాజాగా స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా క్షమాపణలు తెలిపారు. వైరల్ అవుతున్న వీడియోలో, మృణాల్ తాను బిపాసా కంటే అందంగా ఉంటానని, ఆమె "కండలు తిరిగిన పురుషుడిలా" కనిపిస్తారని పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు నెటిజన్లు, బాలీవుడ్ ప్రముఖులు ఆమె వ్యాఖ్యలను బాడీ షేమింగ్‌గా అభివర్ణిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో స్పందించిన మృణాల్, "అది నేను 19 ఏళ్ల వయసులో సరదాగా మాట్లాడిన వీడియో. ఆ సమయంలో నా మాటల వల్ల ఎవరికైనా నష్టం జరుగుతుందన్న భావన నాకుండేది కాదు. నేను ఎవరినీ అవమానించాలనే ఉద్దేశంతో మాట్లాడలేదు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా విచారిస్తున్నాను. శరీర సౌందర్యం అంటే ఏమిటో ఇప్పుడు నాకు బాగా అర్థమవుతోంది," అంటూ భావోద్వేగపూరితంగా పేర్కొన్నారు. ఇక బిపాసా బసు కూడా ఈ వివాదంపై పరోక్షంగా స్పందిస్తూ, "మహిళలంతా శారీరకంగా బలంగా ఉండాలి. మగాళ్లా కనిపించకూడదనే పాత ఆలోచనల నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు.

# ఆసియా కప్‌నకు ముందే తుఫాన్



**-ఇన్నింగ్స్‌తో చెలరేగిన టీమిండియా బ్యాడ్ లక్ ప్లేయర్..**

2025 ఆసియా కప్‌నకు ముందు భారత క్రికెట్ జట్టుకు శుభవార్త. చాలా కాలంగా గాయం, ఫామ్ సమస్యలను ఎదుర్కొంటున్న వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ సంజు శాంసన్, అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి తన ఫిట్ నెస్‌ను నిరూపించుకున్నాడు. ఆగస్టు 15, శుక్రవారం జరిగిన ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో, సంజు శాంసన్ వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన ఫామ్‌ను చూపించడమే కాకుండా, సెలెక్టర్లకు కీలక సందేశాన్ని కూడా ఇచ్చాడు. అతని హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ చర్చనీయాంశంగా మారింది. శాంసన్ ఇన్నింగ్స్ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఎగ్జిబిషన్ మ్యాచ్ హైలైట్స్.నిజానికి, ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను కేరళ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించింది. ఇది ప్రెసిడెంట్స్ ఎలెవన్ వర్సెస్ సెక్రటరీస్ ఎలెవన్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ ఆగస్టు 15న గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగింది. ఇది 20 ఫార్మాట్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో, సెక్రటరీస్ ఎలెవన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. సెక్రటరీస్ ఎలెవన్‌కు సంజు శాంసన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అదే సమయంలో, ప్రెసిడెంట్స్ ఎలెవన్ కెప్టెన్సీని సచిన్ బేబీకి అప్పగించారు.ఆ మాజీ ప్లేయర్ కారణంగా రాజస్థాన్ ను వీడనున్న శాంసన్‌ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రెసిడెంట్స్ ఎలెవన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. రోహన్ ఎస్ కున్నుమల్ జట్టు తరపున 60 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్ లో సెక్రటరీస్ ఎలెవన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసి మ్యాచ్ ను ఒక వికెట్ తేడాతో గెలుచుకుంది. ఈ ఇన్నింగ్స్ లో సంజు శాంసన్ కాకుండా, సెక్రటరీస్ ఎలెవన్ తరపున విష్ణు వినోద్ 69 పరుగులు చేశాడు.సంజు శాంసన్ హాఫ్ సెంచరీ.సంజు శాంసన్ జట్టుకు తుఫాను ప్రారంభం అందించాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శాంసన్ జట్టు ఇన్నింగ్స్‌ను చక్కగా నడిపించాడు. 36 బంతుల్లో 54 పరుగులు చేసే బాధ్యతను స్వీకరించి దూకుడుగా ఇన్నింగ్స్ఆడాడు. క్రీజులో ఉన్నంత సేపు వికెట్లు పడుతూనే ఉన్నాయి. కానీ ఒక ఎండ్‌ను నిలబెట్టుకున్నాడు. చివరి ఓవర్లలో మ్యాచ్ ఉత్కంఠభరితమైన మలుపు తిరిగింది. 8 బంతుల్లో 13 పరుగులు అవసరమైనప్పుడు, శాంసన్ ఔటయ్యాడు. అయితే, చివరికి, బాసిల్ తంపి సిక్స్ కొట్టడంతో జట్టుకు ఒక వికెట్ తేడాతో విజయం లభించింది.ఆసియా కప్‌నకు సంజు శాంసన్..?సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో భాగమైనప్పటికీ, దీని అర్థం చాలా ప్రత్యేకమైనది. సెప్టెంబర్ 9 నుంచి యుఎఇలో ఆసియా కప్ ప్రారంభం కానుంది. భారత జట్టును త్వరలో ప్రకటించబోతున్నారు. ఇటువంటి పరిస్థితిలో, శాంసన్ ఫిట్‌గా ఉండటం, పరుగులు చేయడం అతని ఎంపిక అవకాశాలను మరింత బలపరుస్తుంది. గత సంవత్సరం (2024) సంజు శాంసన్ ఒక క్యాలెండర్ సంవత్సరంలో మూడు 20సెంచరీలు చేసిన తొలి భారతీయ ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అయితే, ఆ తర్వాత అతని ప్రదర్శన అస్థిరంగా మారింది. ఈ క్రమంలో ఐదుసార్లు సున్నాతో ఔటయ్యాడు. 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న అతను గాయం కారణంగా సీజన్‌ను మధ్యలో వదిలివేయవలసి వచ్చింది.


# సంజు సామ్సన్ చేరుతారా..



**-మరో ఇద్దరు టాప్ ఆటగాళ్లతో ఎక్స్ఛేంజ్ ఆఫర్..**

భారత జట్టుకు చిన్న విరామం ఉన్న సమయంలో ఐపీఎల్ పుకార్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అత్యంత డిమాండ్ ఉన్న ఆటగాడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్, భారత 20 ఓపెనర్ సంజు సామ్సన్ గురించి కీలక విషయం తెలిసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ లో శాంసన్ చేరినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది పోటీకి వేలానికి ముందే ఆర్ఆర్ కెప్టెన్ ఎంపిక ఉన్న నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రఘువంశీ లేదా రమణ్‌దీప్ సింగ్ వంటి హై ప్రొఫైల్ ఆటగాళ్లను రాజస్థాన్‌కు ఇచ్చి సంజును తమ టీమ్‌లోకి కేకేఆర్ తీసుకోవాలని యోచిస్తోందంటా.వీరిద్దరూ సరిపోతారా.ఇందులో రమణ్‌దీప్ గత సంవత్సరం ఇండియా తరపున అరంగేట్రం కూడా చేశాడు. కానీ వీళ్ళిద్దరూ రాజస్థాన్‌కి అవసరమా అన్నది ప్రశ్న. ఎందుకంటే కి ప్రస్తుతం అవసరమైనది స్పష్టమైన పేస్ బౌలింగ్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో నమ్మదగిన బ్యాటింగ్ కావాలి. కానీ ఈ ఇద్దరి స్టైల్ ఆ అవసరాలకు పూర్తిగా సరిపోరు. అయినా ఫ్యూచర్ ఇన్‌వెస్ట్మెంట్‌గా చూసుకుంటే మాత్రం వారు ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇప్పటికే చెన్నై కూడా.సంజు సామ్సన్ పేరున్న ఆటగాడు. భారత జట్టులో టీ20 ఓపెనర్‌గా వెలుగొందుతున్న అతను, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా కూడా సేవలందిస్తున్నాడు. ఈసారి మాత్రం సంజును సంపాదించుకోవాలనే ఉత్సాహంలో ఇతర జట్లు బరిలో దిగాయి. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ సంజును తమ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆసక్తిగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు కొలకతా నైట్ రైడర్స్ కూడా సంజు కోసం రంగంలోకి దిగింది.సంజు సామ్సన్ సరిపోయేవాడేనా?సంజు సామ్సన్ 100% సరిపోయే ప్లేయర్. ఎందుకంటే వికెట్ కీపింగ్ విషయంలో బాధ్యతలు ఎక్కువగా తీసుకుంటాడు. కాబట్టి గుర్బాజ్ లేదా డికాక్‌లకు సెలక్షన్ కన్‌ఫ్యూజన్ తగ్గుతుంది. టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌ని పెంచుకోవచ్చు. ఇండియన్ ప్లేయర్ కావడం వల్ల ఓవర్సీస్ స్పాట్‌ను సేవ్ చేసుకోవచ్చు. కానీ ఇక్కడ చిన్న ట్విస్ట్ ఉంది. సంజుకు కోసం ఏకంగా రూ.18 కోట్ల రిటైనర్ రేంజ్ ఉంది. కానీ ఇచ్చే ఇద్దరు ప్లేయర్ల కలిపి విలువ కేవలం రూ.7 కోట్లు మాత్రమే. కాబట్టి ఈ ట్రేడ్‌కి ఇంకా ఎక్కువ ఇచ్చుకునే అవకాశం ఉంది. దీనిపై మరికొన్ని రోజుల్లో క్లారిటీ రానుంది.

# ఐపీవోకి ఆర్ఎస్‌బీ రిటైల్




**- రూ.1,500 కోట్ల నిధుల సేకరణలో సంస్థ...**

హైదరాబాద్, : ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది. దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

# తగ్గుతున్న బంగారం ధరలు



**- హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..**

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి.. ఇటీవల బంగారం ధర పది గ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. వెండి కూడా అదే బాటలో కొనసాగుతోంది. వాస్తవానికి బంగారం, వెండి ధరలలో నిరంతరం మార్పు ఉంటుంది. కొన్నిసార్లు పెరుగుతూ, మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతూ ఉంటాయి.. గత నాలుగు రోజుల క్రితం రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధర.. తగ్గుతూ వస్తోంది.. ఆగస్టు 16 శనివారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర స్వల్పంగా తగ్గగా.. వెండి ధర స్వల్పంగా పెరిగింది. దేశియంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.10 మేర ధర తగ్గి.. రూ.1,01,230 గా ఉంది.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 మేర ధర తగ్గి.. రూ.92,790 కి చేరుకుంది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,16,200లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,01,230 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,790 ఉంది. కిలో వెండి ధర రూ.1,26,200 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,01,230, 22 క్యారెట్ల ధర రూ.92,790 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,26,200 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,380, 22 క్యారెట్ల ధర రూ.92,940 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,16,200 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,230, 22 క్యారెట్ల ధర రూ.93,790 ఉంది. వెండి ధర కిలో రూ.1,16,200 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,01,230 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,790 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,200 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,01,230, 22 క్యారెట్ల ధర రూ.92,790 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,200 ఉంది.

# బాక్సాఫీస్ వద్ద 'వార్ 2' జోరు..



రెండు రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్ లోకి ప్రవేశం బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న విడుదలైన ఈ సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 108 కోట్ల నెట్ వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ముఖ్యంగా రెండో రోజు కలెక్షన్లలో అనూహ్యమైన పెరుగుదల కనిపించింది. విడుదలైన మొదటి రోజు మిశ్రమ స్పందనతో రూ. 51.50 కోట్లు మాత్రమే వసూలు చేసిన ఈ సినిమా, స్వాతంత్ర్య దినోత్సవమైన రెండో రోజు పుంజుకుంది. ఒక్కరోజే ఏకంగా రూ. 56.50 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఈ భారీ వసూళ్లతో 2025లో అత్యంత వేగంగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలలో ఒకటిగా నిలిచింది. వీఈ సినిమాలో హృతిక్ రోషన్ 'కబీర్' అనే ఏజెంట్‌గా కనిపించగా, జూనియర్ ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో అద్భుతంగా నటించారు. వీరిద్దరి మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఉత్తరాదిలో హృతిక్ స్టార్‌డమ్ సినిమాకు ప్లస్ అవ్వగా, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ఇమేజ్ భారీ వసూళ్లకు కారణమవుతోంది. రజనీకాంత్ నటించిన 'కూలీ' సినిమాతో పోటీ ఉన్నప్పటికీ 'వార్ 2' తన సత్తా చాటుతోంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. కియారా అద్వానీ, అనిల్ కపూర్, అశుతోశ్ రాణా ఇతర కీలక పాత్రలలో నటించారు. భారీ యాక్షన్ ఘట్టాలు, ఉన్నత నిర్మాణ విలువలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.


# గర్ల్‌ఫ్రెండ్స్ పిల్లలను చదివిస్తున్నాడు



కూతుర్ని చూడడం లేదు.. షమీపై భార్య తీవ్ర ఆరోపణలు..

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ మరోసారి వార్తల్లో నిలిచాడు. అతడి నుంచి విడిగా ఉంటున్న భార్య హసీన్ జాహన్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. షమీని స్త్రీలోలుడిగా అభివర్ణించారు. ప్రియురాళ్ల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తూ, కన్నకూతురి చదువును మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. షమీకి, హసీన్ జాహన్‌కు ఐరా అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే. ఐరాకు ఓ ఇంటర్నేషన్ స్కూల్‌లో సీటు వచ్చిందని చెబుతూనే, షమీపై జాహన్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'ఐరా తండ్రి ఓ బిలియనీర్. అయినా కూతురి స్కూల్ ఫీజుకు మాత్రం డబ్బులు ఇవ్వడు. ఉంపుడుగత్తెల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తున్నాడు. కూతురి చదువుకు మాత్రం డబ్బులు లేవని చెబుతున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్స్‌ను విమానాల్లో బిజినెస్ క్లాస్‌ల్లో తీసుకెళ్లడానికి లక్షలు ఖర్చు చేస్తాడు. కూతురుని మాత్రం పట్టించుకోడు. అతడు ఒక స్త్రీలోలుడు' అని హసీన్ జాహన్ విమర్శించారు.

# 'రామాయణం'లో నా పాత్ర చాలా అల్లరిగా ఉంటుంది






బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ'. దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు ఉత్సహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# చరిత్ర సృష్టించిన 10 ఏళ్ల చిన్నారి



**-గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించి సరికొత్త రికార్డ్..**

సాధారణంగా ఒక 10 ఏళ్ల చిన్నారి ఏం చేస్తుంది? స్కూల్‌కు వెళ్తుంది, ఆటలు ఆడుతుంది, టీవీ చూస్తుంది. కానీ, ఇక్కడ మనం చెప్పబోయే చిన్నారి బోధనా శివానందన్ మాత్రం తన అద్భుతమైన చెస్ ఆటతో అదరగొడుతోంది. ఇటీవల జరిగిన 2025 బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్‌లో, ఈ 10 ఏళ్ల చిన్నారి గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్ (వయసు 60) ను ఓడించి చెస్ ప్రపంచానికి షాక్ ఇచ్చింది. దీంతో చరిత్రలో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన అత్యంత చిన్న వయస్కురాలిగా తన పేరు లిఖించుకుంది. చెస్ ఆట ఎలా మొదలైంది? భారత సంతతికి చెందిన బోధనాకు చెస్ పట్ల ఆసక్తి ఎలా వచ్చిందంటే, ఆమెకు 5 ఏళ్ల వయసులో ఒక చెస్ సెట్ బహుమతిగా లభించింది. అందులో తనకు క్వీన్స్ బాగా నచ్చాయంటా. అప్పటి నుంచే తన నాన్న సహకారంతో ఆట నేర్చుకున్నట్లు బోధనా తెలిపింది. దీంతోపాటు యూట్యూబ్ వీడియోలు చూసుకుంటూ నేర్చుకుంది. ఆ తర్వాత ఆమె స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించింది. అలా ఆమె టాలెంట్ వెలుగులోకి వచ్చింది. ఆమె తల్లిదండ్రులు భారతదేశంలోని తమిళనాడు తిరుచిరాపల్లికి చెందిన వారు కాగా, ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నారు. ప్రపంచ రికార్డు బ్రేక్ ఆగస్ట్ 10, 2025న లివర్‌పూల్‌లో జరిగిన బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్‌లో చివరి రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ పీటర్ వెల్స్‌ను బోధనా ఓడించింది. ఆ రోజున ఆమె వయసు 10 సంవత్సరాలు, 5 నెలలు, 3 రోజులు. అంతకుముందు అమెరికన్ చెస్ ప్లేయర్ కారిస్సా యిప్ 2019లో 10 సంవత్సరాలు, 11 నెలలు, 20 రోజుల్లో ఒక గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించింది. ఇప్పుడు బోధనా ఆ రికార్డును బ్రేక్ చేసింది. నేర్చుకోవడమే టార్గెట్ బోధనా చెస్ గేమ్ గురించి తన అభిప్రాయం చాలా స్పష్టంగా చెబుతుంది. నాకు గొప్ప ప్లేయర్లతో ఆడటం ఇష్టం. ఎందుకంటే వాళ్ల దగ్గరి నుంచి నేర్చుకోగలుగుతాను. ఓడినా సరే, వాళ్లు ఎలా ఆడుతున్నారో తెలుసుకుని నేనేం తప్పు చేశానో అర్థం చేసుకుంటానని తెలిపింది. ఇది తెలిసిన అనేక మంది ఇంత చిన్న వయసులో ఈ స్థాయి స్పష్టత, నైపుణ్యం ఉండటం నిజంగా గ్రేట్ అని మెచ్చుకుంటున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com